శ్రీ ర స్తు.

శ్రీమదద్వైతరహస్యము

అను

వేదాంత గ్రంథము.

ముముక్షుజన తారకంబగునటుల

రెడ్డి-వేంకట సుబ్రహ్మణ్యము గారిచే

రచియింపంబడి

పోకల - వేంకట నరసింహారావు నాయనిచే

పరిష్కరింపంబడి ప్రచురింపంబడియె.

చెన్నపురి:
26 పాపమ్మ బ్రాడ్వే
కా. నరహరి నాయనిగారి
శ్రీహరి ముద్రాక్షరశాలయందు ముద్రింపంబడియె.

1893 సం॥ నవంబరు నెల.

వెల ౦-౨ అణాలు.

శ్రీమద్గురు పాదారవిందాభ్యాంనమః.

శ్రీ మ ద ద్వై త ర హ స్య ము.

నేను చిన్నతనమునుండియు శ్రీమద్వేదాంత సారామృత పాన పరవశులగు సాందీప-శ్రీకృష్ణ-శ్రీధర-చిన్నగురు-భీమగురు-సుందరరామగురు-శ్రీశంకరాచార్య-వేమన-శివరామదీక్షిత-శ్రీమదప్పయదీక్షితాది గురుపరంపరాగత ప్రభావాతిశయములగు జగద్గురు విశ్వనాథావధూత స్వాములవారి పాదపద్మ సన్నిధాన సన్నివాస సత్ప్రభావంబున దూరీకృత సకలదురితుండనై యమ్మహామహునిచే నించుక బోధితుండనై తదీయ గురువర స్నేహ ప్రవర్ధిత జ్ఞానదీపాంకురంబున నాకన్న యర్థంబు నాస్నేహబృందమునకుఁ దెలియఁజేయుట యుక్తంబని యెంచి నాకుం దోఁచిన పగిది సకలముముక్షుజనతారకం బగునట్టు వేమనాదులు చెప్పిన పద్యముల వడువునఁ బద్యరూపముగఁ జెప్పినఁ బాఠకులకు బహూపయోగంబుగ నుండునని తేట తెనుగు మాటలతోఁ గొంత గ్రంథము వ్రాసి యస్మద్గురు వరులచేఁ బరిష్కరింపించి తదాజ్ఞానుసారముగ నిపుడీ గ్రంథమును బ్రచురపఱచి నాఁడను. సజ్జనులిందలి సారముచే గ్రహింతురని నమ్ముచున్నాఁడను.

రెడ్డి - వేంకట సుబ్రహ్మణ్యము.

శ్రీరస్తు.

శుభమస్తు - అవిఘ్నమస్తు.

శ్రీరామమూర్తయే నమః.

శ్రీగురు చరణారవిందాభ్యాన్నమః.

అద్వైత రహస్యము.

క॥ శ్రీలక్ష్మీశ జనార్దన । పాలిత వరభక్తజాల భావనలోలా । చాలిత దుఃఖసమూహా । శ్రీలాలిత హృదయధామ శ్రీరఘురామా॥ (౧)

గీ॥ శ్రీరమానాథ గురువర చిన్మయాత్మ । వరద వైకుంఠ వామన వాసుదేవ । అచ్యుతానంద గోవింద హరి ముకుంద । నిన్ను దలంచుచుఁ గృతిసేతు నిర్మలాత్మ॥ (౨)

గీ॥ రక్తసిత కృష్ణరుచి నేకయుక్తి మెప్పి । బ్రహ్మ రుద్ర రమేశులై పరగుచున్న । త్రిపుటికవ్వల మెఱసెడు తేజమెంచి । దీనికంటె పరంబైన వానినెంతు॥ (౩)

గీ॥ దేహగ్రామందు నటించు నాసోహమెంచి । పంచకళలకు నవ్వలి పరముగాంచి । దశవిధంబుల నాదముల్ దగభజించి । దానిఁదెలిపెడు తెలివినెంతయును దెలిసి । కృతియొనర్చెద గురునకుఁబ్రీతిగాఁగ॥ (౪)

గీ॥ బాల్యమున నాకుఁ దారక పరమ మంత్ర । జపము నేరిపి ప్రోచిన సద్గురుండు । క్షితిని నయ్యల సోమయాజి కులవర్యుఁ । డైనశ్రీపాపయార్యుని నభినుతింతు॥ (౫)

గీ॥ విశ్వనాథావధూతను వినుతి జేసి । పూజలొనరించి మదిని సంపూర్ణభక్తిఁ । వెలయగా దత్తదాలభోజములకు మ్రొక్కి । మరియు బుధకోటికెల్ల నమస్కరించి॥ (౬)

గీ॥ శ్రీకరంబుగ రెడ్డి వంశైక భూషణుండ నానెప్పు బ్రహ్మయాఖ్యుండు గనియె। నాత్మసతియైన శేషాంబయందు మమ్ము । బుత్రకుల నేష్వరను నొక్కపుత్రి నతఁడు॥ (౭)

గీ॥ అందు రెండవ వాఁడనై యలరుచుండ । నవని వేంకట సుబ్బరాయుండ నంగ । నెగడు శ్రీరామభక్తుండ నిర్మలుండ । సముచితాద్వైత విద్యావిచారపరుఁడ॥ (౮)

ఆ॥ అయిన నామనంబునందు నీకంకితం । బొప్పనట్టు లేనుజెప్పఁబూని । యున్న పద్యసమితి మన్నించి వినుము శ్రీ। రఘుకులాబ్ధి సోమ రామనామ॥ (౯)

గీ॥ శ్రీగణాధీశు సురనుతు శేష భూషుఁ । పార్వతీసుతు విఘ్నేశుఁ బరమపురుషు । నేనుమదినుంచి మిము నెంతు నిశ్చయముగ । రఘుకులాంభోధి సోమ శ్రీరామ నామ॥ (౧౦)

ఆ॥ ఇల్లుజొచ్చి కుక్కయిడిన దొంతులుగూల్చు।

నట్టి కుకవి తప్పు లరయుచుఁ గృతిని । తప్పులున్నది
ద్దు దగసత్క వీంద్రుండు । రఘుకులాబ్ధి సోమ రా
మ నామ॥ (౧౧)

గీ॥ శ్రీకరంబుగ గురుకృపఁ జెందుకొనక । రా
మనీమూర్తి మదిలోనఁ బ్రేమనిల్పి । పూజలొనరిం
చి నిన్నిచే బొగడుచుండు । రఘుకులాంబోధి సో
మ శ్రీరామనామ॥ (౧౨)

గీ॥ శ్రీకరంబైన బ్రహ్మంబుఁ జెందుకొనక । స
గుణస్వామి నామది సన్నుతించి । గీతత్రిశతినిఁ జె
ప్పెదఁగ కీర్తి మెఱయ । రఘుకులాంబోధి సోమ శ్రీ
రామనామ॥ (౧౩)

గీ॥ పంచవింశతి తత్త్వముల్ పరగఁజూచి । ధరణి
షడ్వింశకుని మదిఁదలఁచి మ్రొక్క । పరమపథమైన
బ్రహ్మంబు బయలుసేతు । రఘుకులాంబోధి సోమ
శ్రీరామ నామ॥ (౪౧)

గీ॥ ఆత్మతానన్న భావంబు నరయలేక । యొండె
వారల మంచున నేపుదరిగి । వాయువునుఁ బట్టి
కూర్చున్న మాయదెగునె । రఘుకులాంబోధి సోమ
శ్రీరామ నామ॥ (౧౫)

ఆ॥ ఆత్మమంత్ర మహిమ యాత్మయందగలియు ।
బాహ్యమంత్ర మహిమ ప్రకృతిఁ గలియు । బా
హ్యమంత్ర మిపుడు పరమని జూచితి । రఘుకులాబ్ధి
సోమ రామ నామ॥ (౧౬)

అ॥ ఆగురవులఁ గెంటియాత్మ తత్త్వంబుఁదా ।

రరయలేనిమనుజులవనిలోన । ముక్తిగనక మోహాసక్తు
లై చెడుదురు। రఘుకులాబ్ధిసోమ రామనామ॥(౧౭)

ఆ॥ దశవిధేంద్రియముల వశముసేయక యున్న।
శశిసిబోలు జ్యోతివశమె చేరఁ। దద్విధంబు నీదుదయ
లేక గల్గునే। రఘుకులాబ్ధి సోమ రామనామ(౧౮)

ఆ॥ రాజగుహ్యమైన రాజయోగంబును। శ్రద్ధతో
డ గురులుసలుప లేక। యడవిజిరుగఁ దిరుగ నందవచ్చు
నెముక్తి। రఘు కులాబ్ధి సోమ రామనామ॥(౧౯)

గీ॥ రాజయోగంబు బూని నిరంతరంబు। మూ
డుయోగపదంబుల ముక్తిగనని। తీర్థవాసులు, మో
క్షంబు తెరువు గనిరె। రఘుకులాంభోధి సోమ శ్రీ
రామ నామ॥ (౨౦)

గీ॥ అవని ఖేచరి భూచరి యనగమధ్య। మంబ
నంగమణ్ముఖియు శాంభవి యనంగ। నైదు లక్ష్య
ములేఁ గన్నులారఁగంటి।రఘు॥ (౨౧)

ఆ॥ సద్గురు ప్రసాద సరణిచే నీవైదు। లక్ష్య
ములనెఱింగి లక్ష్యమొంద। వలయుగాని శాస్త్ర వై
ఖరి గనరాదు।రఘు॥ (౨౨)

ఆ॥ ముక్కు కనులు చెవులు ముకుళించి ద్వాద
శాబ్జ। మధ్యమందు దృష్టి మలచి నిలిపి। చూడవ
ణ్ముఖియన సాంపొందు ముద్రనైన॥రఘు॥ (౨౩)

గీ॥ అంతరంగంబునందునిరంతరంబు। దృష్టినీక్షిం
చు వారికిఁ దృష్టిదీర। నీదుపదమిచ్చి ప్రోతువు ని
గమవినుత।రఘు॥ (౨౪)

గీ॥ ఘనచిదాకాశ మంటపన గానుపించు । ఘం
టవలె మ్రోయు రవమునుగా నుంటఁజెవుల । వింటిన
నప్రణోవమని వేఁడఁకొంటినిన్ను ।రఘు॥ (౨౫)

గీ॥ అరయ నాదం బకారం బనంగనొప్పు । మిం
చుకళను మకారంబటంచు దెలిసి । బిందువును కార
మంచు సంప్రీతిదలఁతు ।రఘు॥ (౨౬)

గీ॥ అరయ నీమూడు వర్ణంబులన్నిఁ గూడి నీ ఘ
నతరోంకార వర్ణంబుగాఁ గనుచెప్ప । నట్టివర్ణంబు నీ
నియాత్మఁదెలుతు ।రఘు॥ (౨౭)

గీ॥ ప్రణవనాద రసామృత పానరతుని । గనిన
యంతనె దోషముల్ గఁడచుఁగు । నంచుదర్శించు
చుందుర యార్యవరులు ।రఘు॥ (౨౮)

గీ॥ కన్నుఁగవ జేశికుని యాజ్ఞఁగాంచి మూర్తి । బో
మఁనడుమ్ము దళద్వయకమలమందు । దృష్టినిలుపుచుఁ
గాంతునీ తేజమచట ।రఘు॥ (౨౯)

ఆ॥ రెండుపాయ లెపుడు రేబగల్ భ్రూమధ్య ।
దేశమునకు మలచి తేజముఁగను । చైక్యమెఱుగువా
రికదిగదా మోక్షంబు ।రఘు॥ (30)

ఆ॥ అరసి చూచుచుంటి నాకాశపంచకా । ద్యం
తరమున నున్న హంస మహిమ । నిట్టిపరమ హంస
మీవని పట్టితి ।రఘు॥ (3౧)

ఆ॥ ఫాలమునను దృష్టి బాగుగా నిల్పుచు । క
మలమిత్రవహ్ని కమలవైరి । మండలముల నడుమ
నుండిన నినుఁజూతు ।రఘు॥ (3౨)

అద్వైతరహస్యము.

ఆ॥ అట్టి మండలత్రయాంతరమున నిండు। చం
దమామ పోల్కి నందముగను। వెలుగుచుండు నిన్ను
వినుతింతు నేప్రొద్దు ।రఘు॥ (౩౩)

గీ॥ వసుధనివ్వరిములువలె నసదుగనుచు। పీత
మైయణురీతి మెప్పెడు వెలుంగు। జూతునని శంబు
నవ్యయసుఖముఁ గోరి ।రఘు॥ (౩౪)

ఆ॥ హంస మార్గ మెప్పు డరసి శోధింపక। య
డవులను జరింతురజ్ఞులెల్ల। నుఱకఁదిరుగగా నెట్లొదవు
కునో మోక్షంబు ।రఘు॥ (౩౫)

ఆ॥ బిందువనిన బుద్ధివృత్తి యాదీపింప। ఛందు
నాద దశకమరయం దోచు। వీనివలన కళయు విశదమై
కాన్పించు ।రఘు॥ (౩౬)

ఆ॥ హంసతత్వ మవనినభ్యసించిన వారి। యఘ
ము లుడిపి రవిసుఖాప్తి నొసఁగు। నట్టిసుఖముగోరర
క్కటా జనులేమొ ।రఘు॥ (౩౭)

ఆ॥ సోహమనిన పల్కు శోధింపరజ్ఞులు। పర
ము దమకు నెట్లుబడయవచ్చు। దాని యర్థమెపుడుఁ
దలపోయ లేకున్న ।రఘు॥ (౩౮)

ఆ॥ ఆరు కమలములను హంస వర్తించును। వె
లయు నిర్వదొక్క వేలయారు। నూరుమారులట్టి నీ
రహస్యముగంటి ।రఘు॥ (౩౯)

ఆ॥ మొదటి చక్రమహిమ ముదముతో జూచి
న। వశపసాక్షరముల వరలునందు। నెనగు గజము
ఖుండవీవె కాంచలత్తును ।రఘు॥ (౪౦)

గీ॥ ఆరు ఱేకులతోడుత నమరిరక్త । కాంతిఁజెలు
వొందు రెండవ కమలమందు । పద్మజుండన వెలు
గొందు ప్రభుఁడవీవె ।రఘు॥ (౪౧)

గీ॥ దశదళోపేతమై చూడదనరు నాభి । కమల
మదియును ఘణిపూరకంబన్నంగ । నందువిష్ణుస్వరూ
పుండ వగుదువీవె ।రఘు॥ (౪౨)

ఆ॥ పదునైదు ఱేకు లెసగుచున్నుండున । నాహ
తాఖ్య మెరయునట్టి యబ్జ । మందు రుద్రమూర్తి వగు
చు గ్రీడింతువు ।రఘు॥ (౪౩)

ఆ॥ ఆరుపదియు ఱేకులమర కంఠప్రదే । శమున
వెలయు శుద్ధ కమలమందు । నాత్మరూపి వగుచునల
రెదు నీవుఁ గొల్తు ।రఘు॥ (౪౪)

గీ॥ రెండు ఱేకులతోఁ గూడినిండు రుచుల॥ నెగ
డు భ్రూమధ్య కమలకర్ణికఁ జెలఁగు । నట్టిపరమా
త్మవీవని యభినుతింతు ।రఘు॥ (౪౫)

గీ॥ బ్రహ్మరంధ్రముననుసహస్రారమగుచు। బ్ర
జ్వరిల్లెడు చక్రాంతరంబునందు। ఘనత గురుమూర్తి
నై యొప్పు నిను భజింతు ।రఘు॥ (౪౬)

గీ॥ ఆసహస్రార చక్రమందరసి చూడ। సూర్య
చంద్రాఖ్య నాడులు సొంపుమీర । గుడినెడమగూ
డి వర్తించు గుణాతులివియె ।రఘు॥ (౪౭)

ఆ॥ అర్కశశుల నడుమ నాత్మస్వరూపమై। మె
రయుచుండు బ్రహ్మమనెడు మీఱి । యదిసుషుమ్న
యంచు నభినుతింతురు బుధుల్ ।రఘు॥ (౪౮)

ఆ॥ అజప హంసలోన ననిశంబు శోధించి। ద్వి
దళకమలము నను గుదురు కలది। నీదుపాదయుగ
ము నేనిదె పూజింతు ।రఘు॥ (౪౯)

గీ॥ అంగమున నన్న యాబింపు వరసిచూడ। లిం
గమందున నాదంబు లీనమైన। తత్కృతానంద మీ
వనితలపుఁగంటి।రఘు॥ (౫౦)

గీ॥ హరికళాధ్వనుల హరహమాత్ముఁ గూర్చి।
రూపమొక్కటిగాఁ జేసి రూఢిఁ గలది। తాన్నుస్వేష్మ
చుఁ దెలిసితిఁ దలపులోన ।రఘు॥ (౫౧)

గీ॥ సాంఖ్య యోగంబు। దల్లప నిస్సంశయ్యుఁబుఁ
గూర్పకమనస్క భావంబుఁ జేర్పరాదు। గానఁ దన్మా
ర్గమునఁ దానిఁగాంతు మదిని ।రఘు॥ (౫౨)

గీ॥ నిర్భరంబుగ బుద్ధిని నిల్పిజూడ। లేమిపా
పంబువచ్చునో యేమిపోనో। చూడఁజూడ గనిన్న
న్ను జూతురు గద ।రఘు॥ (౫౩)

ఆ॥ ఆరుమూడుగట్టి యమలతత్వముఁ గాంచ।
కష్టపెట్టెదరకట యజ్ఞజనము। లారు భావమునను
నడగింప నేరరో ।రఘు॥ (౫౪)

ఆ॥ అంతరంగ నిలయు నాత్మునిఁ జూడక। చిం
తయనెడు నడవిచిక్కుపడుట। వింతకాదె నిన్ను వె
దుక లేరజ్ఞులు ।రఘు॥ (౫౫

ఆ॥ అనిలమానసముల హంసనుఁగూర్చియు। నె
ప్పుడజప సూత్ర మెఱుఁగ రకట। యెఱుఁగకున్న
నెట్లుదొరకును మోక్షంబు ।రఘు॥ (౫౬)

అద్వైతరహస్యము.

ఆ॥ పరమగురుని పాద సరసిజంబులు జేరి। వాదభేదములను వదలి బ్రహ్మ। నాదమాలకించి మోదమందఁగవలె।రఘు॥ (౫౭)

ఆ॥ ఈరహస్య మెఱుఁగకే పోకఁబోయినఁ। జిత్తశుద్ధిగాదు చింతబోదు। పెక్కుత్రోవలున్న। నిక్కంబుగనవలె।రఘు॥ (౫౮)

ఆ॥ చింతవ్రావకున్న జిక్కునా మోక్షంబు? చింతయనెడు కాననాంతరమునఁ। గామ మృగముచేత గ్రసియింపఁబడుఁగాని।రఘు॥ (౫౯)

ఆ॥ అనిలమానసముల హంసను గూర్చినై।యారుచక్రములను ననవరతము। నాడుచున్నయట్టి హంసంబు నీవెగా।రఘు॥ (౬౦)

ఆ॥ పూరకంబులోన పొందు హకారంబు। కుంభకంబు బిందుకూటమయ్యె। రేచకము సకార సూచకమాగదా।రఘు॥ (౬౧)

ఆ॥ పలనాసలుడిగి శీలతో యదమథ్య। నిగమవీథినున్న నిన్నుగాంచ। రజ్జులాసలుడుగ కబ్బునా మోక్షంబు।రఘు॥ (౬౨)

గీ॥ అలసహస్రార మందున్న యట్టిశిరముఁ। జూడనేరక శిలలందు జూచిరేని। మగుడజన్మంబు గల్గదే మానవులకు।రఘు॥ (౬౩)

గీ॥ పండువెన్నెలలోపల పరమమగుచు। నిండుకున్నట్టి బ్రహ్మంబొకండె దాన। నైక్యభావంబుగాంచు నయ్యాగ్ర్య పదముఁ।రఘు॥ (౬౪)

గీ॥ వేయిత్రేకుల నడుమను వెలుఁగుచున్న। కాం
తజూడని వారికిఁ గలదెముక్తి । జూచువారిని జాలక
వఁ జూతురకట ।రఘు॥ (౬౫)

ఆ॥ తర్కశాస్త్రశరధిఁ దరచి శోధించిన । ప
రమపదము తనకు బట్టువడునె। యప్రతర్క్య మనె
డు నాశ్రుతి దెలియక ।రఘు॥ (౬౬)

గీ॥ నీలతోయదాంతరమున జ్వాలదీప్తి । మెఱ
యు సౌదామినీ వల్లి కరణి నుండు । నిర్గుణత్వంబె
శ్రుత్యంత నిగదితంబు ।రఘు॥ (౬౭)

ఆ॥ పూర్వసాంఖ్యమెల్లఁబొలియించి యుత్తర।
సౌమ్య సాంఖ్య యోగసరణిదెలిసి । పరముఁజూచు
వారు పరికింప యోగులు ।రఘు॥ (౬౮)

గీ॥ అంతరాంతర త్రిపుటిలో ననవరతము । జూ
చిశోధించి శోధించి చోద్యమంత ।యదియౌ తానన్న
వారలేయాత్మవిదులు ।రఘు॥ (౬౯)

గీ॥ దేహగేహాది మోహంబుఁ ద్రెంచివైచి । సో
హమనియెడు నాగమసూక్తిఁ దెలిసి । కడకుగైవల్య
పదవిని గందురెపుడు।రఘు॥ (౭౦)

ఆ॥ నదులుమూటికవల నాతిఁజూచినవారు । కో
తిపనులుసేయఁ గోరబోరు । జ్యోతిలోనగలసి జ్యో
తితామగుదురు ।రఘు॥ (౭౧)

గీ॥ నాల్గురంగుల కావల నాఁతియుండు । నాఁ
తినెఱిఁగినవారలు నీతిపరులు । నీతిలేకున్న జ్యోతిని
జూతురెట్లు ।రఘు॥ (౭౨)

ఆ॥ పాపనంటియున్న పరముదాఁజూచిన । పా
పపుణ్యములను బాపుచుండు । పాపపుణ్యములను బ
రిమార్చ్చఁబరమౌను ।రఘు॥ (౭౩)

ఆ॥ నీలమేఘమందు నిక్కంబుజూచిన । కాలయ
ముని బాధఁగడకుఁద్రోయు । మూలనున్న జ్యోతి
మేలుగాఁ బొందును ।రఘు॥ (౭౪)

ఆ॥ పలుపు గాళ్లుదెచ్చి ప్రతిమలుగావించి । దే
వుడనుచు మ్రొక్క దేవుడగునె । దేహగేహపర
ముఁ దెలియనివారికి ।రఘు॥ (౭౫)

గీ॥ సప్తకోటి మహామంత్ర జాలమెల్ల । చిత్తవి
భ్రమమేకాని శివపదంబు । జేరనీదిది నిక్కంబు సా
రసాక్ష ।రఘు॥ (౭౬)

గీ॥ అవని మంత్రంబు లెన్నైన నభ్యసించి । చే
యుజపమున మతియేమి చెందుముక్తి । యజప సా
రంబు గనవలెనంతెగాక ।రఘు॥ (౭౭)

ఆ॥ నాల్గుపాపలెపుడు నాటించి చూచిన । కో
టిసూర్యలోక చోటనిలిచి । నట్లువెలుగు దానికా
వల పరముండు ।రఘు॥ (౭౮

గీ॥ నాల్గురంగు లభిష్టించి నాఁటియుండు । నాఁ
టి శిరమున నెక్కేటి కోటియుండు । కోటి శిరము
న జ్యోతితాఁగూడివెల్గు ।రఘు॥ (౭౯)

ఆ॥ దేహమునకు చివర దేహంబులోపల । దేవు
డలరుచుండు తేటగాఁగ । నట్టి తేటలోడ నైక్యమొం
దఁగవలె ।రఘు॥ (౮౦)

ఆ॥ నాసికంబు చివరనలఁజూచువారికి । బ్రహ్మము
నగ దానె బట్టబయలు । తనరునట్టి బయల దాను
నిల్వగవలె ।రఘు॥ (రా౧)

ఆ॥ నాదమూలకించి నాదముఁదూలించి । యట్టినా
దమునకు నైక్యమెఱిగి । యెఱిగియుండునట్టి యెఱు
క తాఁగావలె ।రఘు॥ (రా౨)

ఆ॥ వెలుగుకన్న పరమువెదుక వేరేలేదు । వెలు
గుఁ జూచువారు వేత్తలరయ । వెలుఁగుజూడకున్న
వేత్తలెట్లగుదురు ।రఘు॥ (రా౩)

గీ॥ రెండుపత్తులలోపల నిండియున్న । పండువె
న్నెల జూచిన భక్తులకును ।కరతలామలకము మోక్ష
కాంతయెపుడు ।రఘు॥ (రా౪)

ఆ॥ కంటిలోనమున్న ఘనునిశోధింపక । నేంటిసే
తురకటి కొంటెతపము।తత్వమెఱుగకున్న దక్కునే
మోక్షంబు ।రఘు॥ (రా౫)

ఆ॥ పంచకళలమధ్య పరముఁశోధించిన । పంచకళల
తోఁడఁబ్రజ్వరిల్లు । పంచకళల తుదను బట్టబైలె ప
రంబు ।రఘు॥ (రా౬)

ఆ॥ చెట్టుశైవమనుచు క్షితినిదలంతురు । గుట్టుతె
లియలేని యట్టిజనులు । గుట్టుపరము దెలుపు గురుఁ
డు తాఁగావలె ।రఘు॥ (రా౭)

ఆ॥ నాదబిందు కళలనయముఁతోఁ జూడక । గు
ట్టుతమకు నెపుడు పట్టువడునె । నాదబిందు కళల
నాథునిఁగనవలె ।రఘు॥ (రా౮)

గీ॥ నీలతోయదమధ్య తా నెగడుచున్న । ముక్తి
కాంతఁ గనుఁజూడని మూర్ఖులకును । మోక్షమది యెట్లు
సిద్ధించు దీక్ష లేక । రఘు॥ (౭౯)

ఆ॥ ఉల్లమందు గురువు నుంచి పూజించక । పలువు
రాళ్ల కెఱఁగి భంగపడిరి । పలువురాళ్లు తమకుఁ బరమెట్లు
జూపునో । రఘు॥ (౮౦)

ఆ॥ ఉల్లమందు శివుని యునికిని దెలియక । తీర్థ
యాత్రలందు తిరిగి వట్టి । తీర్థములను గ్రుంకి సార్థకం
బెట్లగు । రఘు॥ (౮౧)

ఆ॥ గురునికన్న శివుడు ధరణిలో లేడన్న । గుఱిని
నిల్పి చూడ గుట్టుగాఁగ । గురుడు పరుడు గలిసి గురుఁడు
తానౌనయా । రఘు॥ (౮౨)

ఆ॥ తారకంబు మాకు దక్కె నేడనుచును । ముఱి
యుచుండ్రు రెపుసు ముక్తిగనక । తారకంబు జూడఁ దా
నె తారకమగు । రఘు॥ (౮౩)

ఆ॥ హంసమంత్ర మెప్పుడాడుచునుండును । నాసి
కంబుకోననాటికొనుచు । నదియె తారకంబు నందరి
కొక్కటే । రఘు॥ (౮౪)

ఆ॥ ఇట్టి తారకంబు గుట్టులోఁ దెలియక । ఆత్మ
విద్య తమకు నబ్బెనట్టు । లనుచు బలుకుచుండ్రు రమ
వస్కయోగులు । రఘు॥ (౮౫)

ఆ॥ ఇట్టి తారకంబు నింపుతోఁ దెలిసిన । కర్మవితతు
లెల్ల గడకు బారు । కడకు బార నాత్మ కైవల్య మొం
దును । రఘు॥ (౮౬)

ఆ॥ ఇన్నియేలఁ జెప్పనే నొక్క కీలక । మాత్మ
శుద్ధిగలిగి యఘములణఁచి । సోహమనుచుఁ బలుక
శుద్ధతారకమగు । రఘు ॥ (౯౭)

గీ॥ ఎలమినీతారకంబును దెలియలేక । దశరథా
త్మజుఁడని మదిదలచుచుందు । రట్టిభావన తారకంబ
వునె తలఁప । రఘు ॥ (౯౮)

గీ॥ అరయఁగ నద్రికూటమందుఁ దానంటియున్న ।
వాసుదేవుని మదిఁగనువారుగారె । బ్రహ్మవిదులిట్టి
మర్మంబు బట్టబయలు । రఘు ॥ (౯౯)

ఆ॥ ద్విదళకమలమందు దివ్వెనుజూచిన । ముక్తుల
రయగాన భవులుగారె । యిట్టిసూత్ర మెఱుగకేమో
వచింతురు । రఘు ॥ (౧౦౦)

గీ॥ గళమునకుఁ గ్రింది భాగంబు గనినవారు । మ
ర్త్యులంచును జెప్పిరిమానివర్యు । లట్టినిశ్చయమాత్మలో
నమరుటరిది । రఘు ॥ (౧౦౧)

ఆ॥ పరమబ్రహ్మమంచుఁ బరికించిచూచెదు । వా
రె బ్రహ్మమనుట వసుధలోన । నట్టివానిఁజూడ నతఁ
డు తానెనౌనయా । రఘు ॥ (౧౦౨)

ఆ॥ ముద్రలైదు మొట్టమొదటను గ్రహియించి ।
భద్రమైనవెలుగు ప్రతిభగాంచి । నిద్ర దెలియువాడు
నిజమైనయోగియా । రఘు ॥ (౧౦౩)

ఆ॥ బ్రహ్మరంధ్రమునను బరగెడుకళలోన । నైక్య
మొందినిన్ను నచటనిలిపి । పూజసేతునన్ను బ్రోవుము
సతతంబు । రఘు ॥ (౧౦౪)

నడిమినాళమందు నాటించిచూచిన । నిండుకళల
తోడ నిలిచి వెలుగు । నట్టి నిన్నుఁ జూచినైక్యంబు
గాంచితి । రఘు ॥ (౧౦౫)

ఆ॥ సోహమనుచు నడచు సుస్థితిఁ దెలియక ।
సోహమనిన దానసుఖమదేమి । సుఖముగాఁదోఁచు
జూపును దుఃఖంబె ।రఘు॥ (౧౦౬)

ఆ॥ కారణ గురుచేతఁ గళనెఱింగినవారు ।ము
క్తి కాంతఁ జూచిముదము జెందీ । తుదకు ముక్తి జెంది
ధూర్జటులౌదురు । రఘు (౧౦౭)

ఆ॥ కంటిలోనున్న కారణ గురుఁజేరి । దేహ
మందు భ్రాంతిఁ దీసివేయఁ । కారణగురుమూర్తి క
ళతాను బొందును । రఘు॥ (౧౦౮)

గీ॥ అరయ నారునుపాధుల నడఁచివైచి । యచ
లభావంబు దాల్చునాత్మైక్య మెసఁగి । మనసుగ్గువి
యించునతఁడె మగ్నజ్ఞుఁడగును । రఘు॥ (౧౦౯)

గీ॥ అరయఁగృష్ణాండవర్ణత్రయంబులోన । నిం
డియుండును బ్రహ్మం బఖండముగను । నట్టిబ్రహ్మం
బు జూచిన నతఁడె గురుఁడు । రఘు॥ (౧౧౦)

ఆ॥ కాకిభావ కులకుఁ గల్గునాబ్రహ్మంబు ।రాక
పోకగల్గి చీకుచుండ్రు । గానిపరముఁగాంచగాఁ జా
లరెప్పుడు । రఘు॥ (౧౧౧)

ఆ॥ కాకిభావ మొదలి కాంతిని జూచిన । వారలె
పుడు ముక్తిఁ జేరుచుందు । రనుచు బల్కరెప్పుడా
నారదాదులు ।రఘు ॥ (౧౧౨)

ఆ॥ పాపవిధులచేతఁ బరమును మఱచిరి । పాప
మణఁపకున్న పరము గలదె । పాపమణఁచి కంటిపాపల
గనవలె ।రఘు॥ (౧౧౩)

గీ॥ పాపలోపల మెఱసెడు పరమపదవిఁ । గల
యఁజేరరు నరులెపుడు గానలేక। గలయువారికి నెప్పు
డు గలుగు ముక్తి ।రఘు॥ (౧౧౪)

ఆ॥ పాపలోన దూటు పఱగుచునుండును । తూ
టులోన నొక్కబోటియుండు । బోటిమాచిదాని నా
టియుండఁగవలె ।రఘు॥ (౧౧౫)

గీ॥ నాదమాలించి యాలించి మోదమంది । వా
దమెడలించి నాదంబు పాదుకొల్పి । గాథలను మాని
బోధచేఁ గంద్రు ముక్తి ।రఘు॥ (౧౧౬)

గీ॥ మూలసౌధంబు లోపల ముక్తికాంతఁ । జే
రి జీవుండు పరముదాఁ జెందు నిసుము । పరసవేదిని ప
సిఁడి గాఁ బఱగునట్లు ।రఘు॥ (౧౧౭)

ఆ॥ సోహమనెడి ఖడ్గమూహఁ త్రోపుతఁ దా
ల్చి । దేహమోహలతల దెగఁగ నరికి । యహమణం
పకున్న నబ్బునా మోక్షంబు ।రఘు॥ (౧౧౮)

ఆ॥ పరమదీప్తి నరసి పరికింప తరమౌనె । ధాత
కైన నతని తండ్రికైన । నెంతునను మ వెఱ్ఱిచింతలఁ జె
డుదురు । రఘు॥ (౧౧౯)

ఆ॥ కర్మవశము చేతఁ గల్గును జన్మంబు । కర్మవ
శము చేతఁ గాలమెనయు । కర్మవశము వదిలి మర్మం
బుఁ గనవలె ।రఘు॥ (౧౨౦)

ఆ॥ మూలకందమహిమమునినైన వోగను । వట్టి
వనులకెప్పుడు పట్టువడునె । గుట్టుదెలిసినట్టిగురుశిష్యు
లకుఁగాక । రఘు ॥ (౧౨౧)

ఆ॥ మూలసౌధమందు చాలగామెఱసెడు । జ్యో
తిఁగనక బ్రహ్మజాతియగునె । జ్యోతిఁజూచువాఁడె
సూబ్రహ్మజాతుండౌ । రఘు ॥ (౧౨౨)

గీ॥ నీలతోయదమధ్యమం దొలిసుండు । జ్యోతి
యంచును గురుఁడును శ్రుతియుఁదెలుప । జూడనే
రరు సత్యంబు సూటిగాఁగ । రఘు ॥ (౧౨౩)

ఆ॥ నీటిజ్యోతిలోన నిండునీజగమెల్ల। జగతిజ్యో
తిలోనఁగలిగియుండి । నెగడుటెల్లజూచిజగమెల్లనీ
వంటి। రఘు॥ (౧౨౪)

గీ॥ చూపులోపల మెఱసెడు జ్యోతివంచు ।
గాంచి నీయైక్యపదవి నేఁగాంచుకొలను । నిన్నుధ్యా
నించి మదిలోన సన్నుతింతు। రఘు ॥ (౧౨౫)

గీ॥ నీలతోయదాంతరమున వసిల్చియున్న । స్వా
మివనుచును మదిలోన సన్నుతింతుఁ । గానసాయు
న్కినీయున్కిగానొనర్పు । రఘు॥ (౧౨౬)

గీ॥ జీవతనువుల మూడింటి చిక్కుదెలిసి । బ్ర
హ్మతనువులమూడింటి పద్ధతిఁగన । వీనికవ్వలిసాక్షి
వీవేకదయ్య ! రఘు ॥ (౧౨౭)

ఆ॥ నిష్కళంకమగుచు నిర్వికల్పంబునై। నిర్విష
యమునైన నిర్గుణంబు । గురుని కరుణదెలియుపరము
నీవనిఘోంతు । రఘు ॥ (౧౨౮)

ఆ॥ తెలివికన్నఁ బరము దెలియంగ లేదని । పర
మఋషిగణంబు బలుకుచుండు । బలుకుచుండి పర
ముబయలని చెప్పిరి ।రఘు॥ (౧౪౫)

గీ॥ ప్రకృతికెప్పుడు ద్రష్టయై పలుకుచున్న । బ్ర
హ్మమరచేతిలోనిదై వ్యక్తలుచుండు । నదిచుబలుకుదు
రెప్పుడు సార్వ్యవరులు । రఘు॥ (౧౪౬)

గీ॥ ప్రకృతి కెప్పుడు ద్రష్టయై పలుకుచున్న।
ద్రష్ట సాక్షించి తాను తద్ద్రష్టననుచుఁ గన్నవారికి జ
న్మంబు సున్నయనిరి । రఘు॥ (౧౪౭)

ఆ॥ ప్రకృతి నెఱుగు ద్రష్ట వికృతి నెంచెడి ద్రష్ట
బ్రహ్మమెఱుగు ద్రష్ట పరమద్రష్ట । యట్టిద్రష్టఁ దెలి
య నట్టిబైలె పరంబు।రఘు॥ (౧౪౮)

ఆ॥ పలుకులోనివానిఁ బరికించి చూచిన । పలు
కుఁ బన్ని బ్రహ్మపలుకులగును । పలుకులెఱుఁగు తెలివి
పరికింపయోగంబు ।రఘు॥ (౧౪౯)

ఆ॥ పరమపరముకన్నఁ బరికింపఁ జేరేమి । పర
ముఁ జూడఁ జూడ బట్టబయలు । ఇంతకన్న పరమ దే
లోకమునను౦డు। రఘు॥ (౧౫౦)

ఆ॥ మాయవలన బుట్టుమహిమీద కర్మముల్ ।
గర్మవలన బుట్టుకారణంబు। కారణంబు జన్మకారణం
బైయుండు ।రఘు॥ (౧౫౧)

ఆ॥ కర్మకర్మయనిన కర్మ లేనే లేదు । జన్మకన్న క
ర్మజగతి లేదు । జన్మ కర్మలడచు సరసుండె గురుఁ
డుఁగా।రఘు॥ (౧౫౨)

ఆ॥ మాయమాయయనఁగ మహిమీఁద నెయ్య
ది । తన్ను బ్రహ్మమనుచుఁ దలఁపనియదె । తన్నుఁగని
నవారు దగమాయ గెల్తురు । రఘు ॥ (౧౪౩)

ఆ॥ పసిడివసువితతి బహురూపములఁదోఁచి । ప
సిడి యైన కరణిఁ బ్రాణులెల్ల । దెలియఁగనిన బ్రహ్మ
తేజంబు గాదొకో । రఘు ॥ (౧౪౪)

ఆ॥ బట్టబయలు తన్ను బాగుగా శోధింప । నేర్పు
గల్గువాఁడె నిష్ఠపరుఁడు । నిష్ఠలేక బ్రహ్మనిష్ఠుఁడెట్లగు
నొకో । రఘు ॥ (౧౪౫)

ఆ॥ అచలభక్తికన్న నవనిలో లేదని । శుద్ధత
త్వవేత్త చూచుచుండు । నెఱుక లేని వాఁడదేమి జూ
చుధరిత్రి । రఘు ॥ (౧౪౬)

ఆ॥ మహినిజజ్యోతికన్న మఱియేమి లేదని । మౌని
జూచుచుండు మర్మమెఱిఁగి । మర్మమెఱుఁగు యోగి మా
యను జెందఁడు । రఘు ॥ (౧౪౭)

ఆ॥ తనదుపుట్టుముకికి తనువనుఁ దలపోసి । యో
ల్లమందు గురుని యూహఁజేసి । చూచువారికెపు
డు సూక్ష్మంబు బ్రహ్మంబు । రఘు ॥ (౧౪౮)

గీ॥ కల్లయని మాయమర్మంబు గనినవారు । మ
గుడవత్తురె జన్మకుమహికి నెప్పు । డంచుఁబలుకుచు
నుందురయ్యార్యవరులు । రఘు ॥ (౧౪౯)

ఆ॥ పాప పుణ్యములను బాపెడు వస్తువు । బట్ట
బయట నెపుడు గుట్టతోడ । నుండునంచుఁబలుకుచుం
దురు రార్యులు । రఘు ॥ (౧౫౦)

ఆ॥ పరము పరమటండ్రు పరము వేరేమి యా।
పరముఁజూచువారు పరులుగారె । పరము తానట
న్నభావమ్మే బ్రహ్మంబు । రఘు॥ (౧౬౧)

ఆ॥ సోహమనెడిగురుని సూక్తి నెఱింగియు ।
దేహమన్నభ్రాంతిద్రెంచివైచి। చూడగల్గువారె సూ
రివర్యులటండ్రు । రఘు॥ (౧౬౨)

ఆ॥ శూన్యరూపమెపుడు సూక్ష్మబుద్ధినిజూచి ।
యదియుభావమందు నైక్యపఱచి । యచలరూపమం
దిమంతయు దానౌను । రఘు॥ (౧౬౩)

ఆ॥ బాహ్యభావమెల్ల బయలుగాఁజేసియు । బ
యలులోన తాను బయటనిలిచి । బయలుగనినవాడు
పరముతానేతాను । రఘు॥ (౧౬౪)

ఆ॥ శూన్యభావమెప్పుడు జూచినవారికిఁ । బరమ
భావమరయ బట్టబయలు । బట్టబయలు పరము బ్ర
హ్మంబుగనవలె । రఘు॥ (౧౬౫)

ఆ॥ ఏమిలేని దెఱిగి యేకంబుగాఁజేసి । శేషప
దవిఁదాను జెందవలెను । చేరదున్నఁ బరముఁ జెం
దుటదెట్లొకో । రఘు॥ (౧౬౬)

ఆ॥ శేషభావమెఱిగిచెందితిఁ దత్వంబు। శేషభా
వమిలనుఁ జేరగంటి । శేషభావమునను శేషమే ప
రమంటి । రఘు॥ (౧౬౭)

ఆ॥ బట్టబయటికన్న పరము వేరేలేదు । అదియు
గురువులేక యబ్బునెట్లు । లనుచుఁ జెప్పుచుందు రా
ర్యులు ధరణిలో । రఘు॥ (౧౬౮)

ఆ॥ ఎఱుక యెఱుకటన్న నెఱిగెడి వస్తువు। మ
ఱపు మఱపటన్న మఱచియుంట। యెఱుకమఱపులేని
యెఱుకయే బ్రహ్మంబు। రఘు॥ (౧౯౯)

ఆ॥ ఎఱుకబయలుజేసి యేకంబుజేసిన। యది
యె మౌనివర్యులకైక్యపదము। అట్టిపదవిజేయు నట్టి
వాఁడె గురుఁడు।రఘు॥ (౧౭౦)

ఆ॥ వేదగహానమెల్ల వెదికిశోధించిన। పరమ ప
దముఁజూడఁ బట్టువడునె। తెలియసద్గురూప దేశం
బులేకున్న। రఘు॥ (౧౭౧)

ఆ॥ దేహామునకుఁ దుదను దేవుఁడు గనుపించు।
మోహా రహితులైన మునులకెల్ల। సోహామందివెలుం
గుజ్యోతిఁగనవలె। రఘు॥ (౧౭౨)

ఆ॥ ఎఱుకయెఱుకయందు యెఱుకకుఁ బేరేమి।
యెఱుగుదృశ్యమెల్ల నెఱుకయగునె। గాన నెఱుకచే
తఁ గనవలెనాత్మను। రఘు॥ (౧౭౩)

ఆ॥ దృశ్యమెల్ల దెలిసి దృక్కునునిల్పియా। దృ
క్కుతానెయగుచు దృఢముగాఁగ। నిల్పిచూడఁజూడ
నెగడుద్రష్టత్వంబు। రఘు॥ (౧౭౪)

గీ॥ కామలోభమోహాదుల కార్యముడుపు। నె
ఱుకయంచును బల్కిరి పరమమునులు। ఇంతకన్నను
నెఱుకతానెచటనుండు। రఘు॥ (౧౭౫)

ఆ॥ అవనిజలము వాయువగ్నియాకాశంబుఁ।
గుండు నెఱుకయందు కుమతులాత్మ। నరయలేక
తుదకుయమబారిఁబడుదురు। రఘు॥ (౧౭౬)

ఆ॥ పరముబొందెదమని బల్కెదరజ్ఞులు । పరమనంగ దానిభావమేమి । పరమగురునికరుణఁబడయుదు రార్యులు । రఘు॥ (౧౭౭)

ఆ॥ ఎఱుక యెఱుకయంచు నేర్పరించెదరెందు। నెఱుకచూడ నెఱుగ నెవరివశము । ఎఱుకతానెయగుచు నెఱుగుట బ్రహ్మంబు । రఘు॥ (౧౭౮)

ఆ॥ ఎఱుకలోని యెఱుక నెఱిఁగినవారికి । నెఱుక లేక తానె యెఱుకయగుచు । నెఱుక నెఱుగఁ జూడ నెఱుక యే బయలగు । రఘు॥ (౧౭౯)

గీ॥ బట్టబయలైన యీగుట్టు పట్టువడునె । దిట్టమైనట్టి గురుకృపఁ దెలివిగనని । వట్టిమానవ జాతికీ వసుధలోన ।రఘు॥ (౧౮౦)

గీ॥ పరమ గోప్యంబిదే బట్టబయలటంచు । దరిమి జెప్పిన వినరేమి ధరణిజనులు । మాయ గృహమేధి సుఖముల మరిగి మరిగి ।రఘు॥ (౧౮౧)

ఆ॥ సర్వభూతమ్ములకు సమముగా వర్తించి । సర్వభూతములకు సాక్షి ననుచు । దెలిసినట్టి తెలివి తిరమైన దేవుఁడౌ । రఘు॥ (౧౮౨)

గీ॥ జ్ఞానయోగంబు మాకును గలదటంచు । మమత నెప్పుడువిరిగెడు మానవులకు తానుతానైన భావంబు తరమె తెలియ ।రఘు॥ (౧౮౩)

ఆ॥ మాకు వేళలందు ముదముతోఁ గూర్చుండి । నిర్వికల్ప సరణి నెరపకున్న । ముక్తిపదవి తమకు ముట్టుట యకుదయా ।రఘు॥ (౧౮౪)

ఆ॥ బట్టి మాటగాని రొుకరైన దెలియరీ। గు ట్టు దెలియులేనియట్టి నరులు। బట్టబయలుపరముపరి కించి చూడరు। రఘు॥ (౧౫౫)

ఆ॥ నాదమహిమ దెలిసినాటి యుండినంజాలు। నదియు నచలమునకు నాస్పదంబు। నాదబిందు కళల నాధుండుతానగు। రఘు॥ (౧౫౬)

ఆ॥ బాహ్యమయిన బయలు పరమని పరికించి। యేహ్యగుణములెల్ల నెడలవిడిచి। చూడంజూడబరము సులభసాధ్యముగదా। రఘు॥ (౧౫౭)

ఆ॥ వేదమెల్లజదివి వేదాంత సారంబు। వెదకి చూడలేక విప్రులుందు। రట్టిసార మెఱుంగు నతడు బ్రాహ్మణుండగు। రఘు॥ (౧౫౮)

ఆ॥ లోనంజూడంజూడ లోపలనేకాదు। బయలు చూడంజూడబయలుంగాదు। బయలులోనంబరము పరిపూర్ణమైయుండు। రఘు॥ (౧౫౯)

ఆ॥ తన్నుదెలియునపుడె తత్త్వంబు దెలియును। తత్త్వమెఱింగి నపుడు తానెతాను। తానుతానటన్నం దా బ్రహ్మమేయగు। రఘు॥ (౧౬౦)

గీ॥ తానుకాం గలయది గదా తత్పదంబు। తానుతానైన భావంబె త్వంపదంబు। అసిపదంబన్న నీ రెంటికైక్యమగును। రఘు॥ (౧౬౧)

ఆ॥ దేహమందు నాసం దెంచినవారికి। సోహమనెడి గుఱుతుసూత్రముగను। దొరకుచుండుననుచు నెఱుంగరుజనములు। రఘు॥ (౧౬౨)

ఆ॥ పరము పరమనంగఁ బరదేశమున లేదు । భ్రాంతులుడిగి చూడఁ బరము బయలు । భ్రాంతులుడగకున్నఁ బరమెట్లుగాంతురు । రఘు ॥ (౧౯౩)

ఆ॥ మూలప్రకృతిఁ జూచి మూలంబు బయలని । మూలసౌధమందు ముద్రితఁ గూడి । యాడుపాడువారలచలంబుగందురు । రఘు ॥ (౧౯౪)

ఆ॥ బట్టబయలటంచుఁ బలుకుమాత్రమె కాని । బట్టబయలు చూడ బ్రహ్మాంతరమె । గుట్టు దెలియువారు కోటికొక్కరుగదా । రఘు ॥ (౧౯౫)

ఆ॥ బట్టబయలు బ్రహ్మభావంబటంచును । నిశ్చయింపలేరు నిష్ఠలేక । నిశ్చయించువారు నిర్గుణులే కదా । రఘు ॥ (౧౯౬)

ఆ॥ ఎఱుకయున్నచోటు నేర్పడ దెలిసిన । జననమరణములను గనఁగఁబోడు । ఎఱుక తానైన మెఱుకెఱుంగుట మేలు । రఘు ॥ (౧౯౭)

ఆ॥ కట్టెలోన నిప్పు గల్గిన రీతిని । తిలలఁ దైలముండుతీరుగాఁగ । దేహమందు నాత్మ తేజరిల్లుచునుండు । రఘు ॥ (౧౯౮)

ఆ॥ పాలయందు ఘృతము పరగిన రీతిని । నాళమందునున్న నభమునట్లు । మాయయందు నాత్మ మఱుగునుండును । రఘు ॥ (౧౯౯)

ఆ॥ అందఱందుఁ జూడ నాత్మ యొక్కఁడుగన్పించు । కొందఱింతె యనెడు కొరతతీరి । యెఱుకనిండునప్పుడేర్పడు బ్రహ్మంబు । రఘు ॥ (౨౦౦)

ఆ॥ నాదమెడలకున్న లేదు బ్రహ్మముకాన్ప। వాదమెడలకున్న వచ్చుబ్రకృతి। వాదనాదములను వదలినముక్తుఁడౌ। రఘు॥ (౨౦౧)

ఆ॥ ప్రకృతి వికృతులగని పరపని భ్రమయేల। ప్రకృతివికృతులందుఁబ్రహ్మముగలదె। ప్రకృతివికృతులూడ్చిపరికింప బ్రహ్మమౌ। రఘు॥ (౨౦౨)

ఆ॥ అచలతత్వ మహిమయామ్యల కెఱుకగు। పరమలోభులకును బట్టువడదు। తన్నుఁదెలిసి తెలియ తానుతానెపరమ్ము। రఘు॥ (౨౦౩)

ఆ॥ అచలమైనవస్తువంతటఁబూర్ణమౌ। పరముఁ జూచినట్టి భక్తజనుల। కంచు బలుకుచుందు రావ్యజనంబులు। రఘు॥ (౨౦౪)

ఆ॥ తనువువెలినిలోనఁ దగబూర్ణమైయుప్ప। పరమమైన వస్తువరసిచూడఁ। గడవవెలినిలోనె గగనంబు చాడ్పున। రఘు॥ (౨౦౫)

ఆ॥ పరముఁజూడ బట్టబయలగుచుండంగ। ముక్కుచెవులు మూసి నిక్కిచూచు। నిక్కిచూచునంతఁ జిక్కునా మోక్షంబు। రఘు॥ (౨౦౬)

ఆ॥ భూతపంచకమునబుట్టినదేహంబు। బొలియు ననుచు శ్రుతులు దెలుపుచుండు। నెంత జెప్పుచున్న నేమొకో యెఱుఁగరు। రఘు॥ (౨౦౭)

గీ॥ మాయతాననుభావంబు మర్మమెఱిఁగి। సచ్చిదానందరూపాత్మ సంజ్ఞదెలిసి। బయలుచేరినవారలు బ్రహ్మవిదులు। రఘు॥ (౨౦౮)

ఆ॥ మాయ మాయయున్న మహిని వేరే లేదు। దృశ్యమెల్లనిజము నశ్యమగుట। దృశ్యనశ్యసాక్షి దృఢమైన బ్రహ్మంబు। రఘు॥ (౨౦౯)

ఆ॥ దృశ్యమంత దెలిసి దృక్కుగానిల్చును। దృక్కు కెపుడు ద్రష్ట తెలివిఁగనుచు। నట్టిద్రష్టతాను నచలంబు ననుబొందు। రఘు॥ (౨౧౦)

ఆ॥ నిత్య పూర్ణమగుచు సత్యంబు వెలుగొందు। నంచు పరమపథాసు లెంచుచుండ్రు। గానదియుబొందు ఘనులు మేల్గనువారు। రఘు॥ (౨౧౧)

ఆ॥ సత్యమైన బయలు సత్యంబుగానమ్మి। నిత్యకర్మలందనిత్యబుద్ధి। నిల్పుకొని పరంబునిశ్చయింతురు బుధుల్। రఘు॥ (౨౧౨)

గీ॥ నల్లపిట్టలలోపలఁజెల్లనెఱుక। నిష్టగానమ్ము యోగులు నిపుణు లగుచు। నచల పదవిని బొందు దురవనిలోన। రఘు॥ (౨౧౩)

గీ॥ కంటిలోపల మెఱసెడు ఘనునిఁగనక। దృఢ తనుపవాస తపమాచరింప నేమి। ఫలము గన్పడుశుష్కాంగ ఫలముగాక। రఘు॥ (౨౧౪)

గీ॥ పురమున వసించు పురుషుని తెలియఁగ గనక। యొంటితనువును గారించుకొంటితపము। సేయునంతనె మోక్షంబుఁ జెందనగునె। రఘు॥ (౨౧౫)

ఆ తనువు విడువఁబడిన ననుమహాత్మూపూర్ణత। నిండియాత్మ దానఖండరీతి। నుండునట్టి దాని నూహించికనవలె। రఘు॥ (౨౧౬)

ఆ॥ అచలమగుచు బ్రహ్మ మంతర్బహిర్వ్యాప్తి। నెనయగాంచు వారలెందుఁగలరు। తెలియఁ జూతు మనుట వెఱ్ఱిమాటయెగాక। రఘు॥ (౨౧౭)

ఆ॥ ఎఱుక బట్టబయలదేమియు లేకంచు। నూహసేయరాదు సోహమ్మదను। మఱిగియుండువారు మర్మజ్ఞులరయఁగ। రఘు॥ (౨౧౮)

ఆ॥ అచలమైనవస్తువంతట నెప్పారు। వెదికి వెదికి చూడవివిధగతుల। భ్రాంతిశూన్యమైన పరిపూర్ణమైయుండు। రఘు॥ (౨౧౯)

ఆ॥ అంతరమున్న వెలుగునా బ్రహ్మమీక్షించు। చుండ లేని మనుజులెందవాన। లందు నెండితడిసి నంతనె ఫలమేమి। రఘు॥ (౨౨౦)

ఆ॥ రూపురూపుసందు రూఢిగాగన్పించు। రూపు దాపులేని బయలుకీర్తి। నట్టి బయటి నరసి పట్టరే దోషమో। రఘు॥ (౨౨౧)

ఆ॥ కలను నరకములాద్[illegible]యమ్ములు మేన। గలవెమేలుకొన్నకడను [illegible]శ్వ। మరయు నెఱుక గన్న నిరయమేమియు లేదు। రఘు॥ (౨౨౨)

ఆ॥ ఏమిలేనిదెఱిఁగి యేకాగ్రబుద్ధినై। సోహమనినపల్కు నూహనిల్పి। నిష్ఠతోడఁజూడ నిండును బ్రహ్మంబు। రఘు॥ (౨౨3)

ఆ॥ రూపరహితమగుచు రూఢిగా మెఱయును। బయలుగాడు బట్టబయటియూహ। యట్టిరూపమెఱిఁగిపట్టెన పరమొందు। రఘు। (౨౨౪)

గీ॥ కంటిపాపలనడుమను గలుగుకాంతి । గనిన
వారలు కైవల్యగరిమగాంతు । రంచుఁబలుకుదురవని
లో నార్యజనులు । రఘు ॥ (౨౨౫)

ఆ॥ జగములన్ని యొక్కమొగిఁగూర్చి చూచిన ।
నేమిలేకతుదకునెఱుకయుండు । నెఱుకవీడగట్టి యె
ఱుకయే బ్రహ్మంబు । రఘు ॥ (౨౨౬)

ఆ॥ బట్టబయలుగుఱుతుపరమని జెప్పిన। వాడె పర
మగురుడు వసుధయందు । నంచు దెలియ బలికి రా
ద్యులెల్లప్పుడు । రఘు ॥ (౨౨౭)

ఆ॥ తత్వమనిన వేరుతలపున లేదని । యరస్నియా
త్మవేత్తలెఱుఁగుచుండు । రట్టులెఱుఁగ లేని యరుదు
సాయుజ్యంబు । రఘు ॥ (౨౨౮)

గీ॥ అజపగాయత్రి మంత్రంబు ననుదినంబు । జప
ముఁజేయుచు దానందుజతనమొనసి । పరము తానైన
వాడెపో పడయు ముక్తి । రఘు ॥ (౨౨౯)

గీ॥ అజ్ఞపగాయత్రిలక్షణోజ్ఝించునతడె విప్రు । డను
చు నుపనిషదుక్తుల యర్థమిట్టు । దంచు పెద్దలు తెలి
పిరి యనవరతము । రఘు ॥ (౨౩౦)

ఆ॥ అణు మహాత్తులెఱిఁగి యానంద మొందక ।
వేదములబఠించు విప్రజనము । చదువు మాత్ర దమకు
సారమేమిలభించె । రఘు ॥ (౨౩౧)

ఆ॥ కాయమందునున్న ఘనుని శోధింపక । విద్య
లనుచు వెఱ్ఱివిఱ్ఱవీగు । వారికెట్లు ముక్తివైభవమొన
గూడు । రఘు ॥ (౨౨౩)

ఆ॥ ఇంద్రియములనెల్ల నేమేమొకట్టించి । పట్టఁ
జూచుగాని పట్టుటరుదు । అచలమందు జేర్పనంతకష్ట
మదేల ।రఘు॥ (౨౩౩)

గీ॥ వాయువు నిరోధమొనరింప మాయదెగునె।
కాయమంతయు శుష్కింపఁగష్టపడుచు । నెంతతప
మాచరించిన నేమిఫలము ।రఘు॥ (౨౩౪)

ఆ॥ బ్రహ్మమెపుడు బట్టబయలగుచుండంగ। వె
దుకదిరుగువెఱ్ఱివేల్పులనుచు । తిరిగినంతలోన దొరు
కునా మోక్షంబు । రఘు॥ (౨౩౫)

గీ॥ యజ్ఞదానాది వ్రతనిష్ఠలరసిచూడ । జననమ
రణంబు లొందించచనునుగాని । జన్మవార్ధికివరిఁ జా
పఁ జాలవెందు । రఘు॥ (౨౩౬)

గీ॥ ఎన్ని చదువులుచదివిన నేమిలాభ । మాత్మ
లోనున్న బ్రహ్మంబు నరయకున్న । తన్ను దెలియని
చదువులు సున్నగాక । రఘు॥ (౨౩౭)

ఆ॥ అరయ నన్ని విద్య లభ్యసింపఁగవచ్చుఁగా
ని బ్రహ్మవిద్యఁ గరువశమె । గురుని కరుణఁగనని గు
ణహీనులకునెల్ల । రఘు॥ (౨౩౮)

ఆ॥ అయిదు నాల్గు త్రోవలనిశంబు బంధించి ।
చూడఁజూడఁగళలు సొంపుమిగులు । మిగిలియున్న
తత్వమేనీవని తలంతు । రఘు॥ (౨౩౯)

ఆ॥ కనులహృదయ కమలకర్ణికయందున్న । స్వా
మివనుచు నిన్నుసన్నుతించి। మ్రొక్కివేడుచుంటి మ
క్కువమీరంగ।రఘు॥ (౨౪౦)

ఆ॥ ఎఱుపు తెలుపునలుపు నెనయించి మెఱయు
న । విద్యకవలవెలుఁగు విశ్వనాథు। జూచిమ్రొక్కఁడు
నిను చోద్యంబుగామది । రఘు॥ (౨౪౧)

గీ॥ విశ్వతైజస ప్రాజ్ఞులవిధముదెలిసి । మూఁడు
దేహంబులందును మోహపడక। తద్విలక్షణాత్ము
డవని తలఁతు నిన్ను । రఘు॥ (౨౪౨)

గీ॥ రెండుపాత్రలలోపల నిండియున్న । బయలు
బ్రహ్మంబటన్న సద్భావమెంతు । గాంతుఁదిలకింతుఁ
బులకింతుఘనతఁగాంతు । రఘు॥ (౨౪౩)

గీ॥ పండువెన్నెల యీబట్టబయలు గాంచి। యది
యొదానన్నవానికి నాత్మయందు । బూజలొనరింతుని
న్నెంతుఁ బూర్ణుడవని। రఘు॥ (౨౪౪)

ఆ॥ పాపపుణ్యములను భ్రమతను దప్పించి తేప
తేపకెఱుకదీప్తిగాంచి। పాపలందు శుద్ధపరమంబు
నీవంటి । రఘు॥ (౨౪౫)

ఆ॥ ఎఱుకచేత మన్నుమిన్నులేర్పాటుసేయుదు। రె
ఱుకబయలుగలయ నెఱుకలేని । యద్వైచూడఁబర
మునను భవరూపమా । రఘు॥ (౨౪౬)

ఆ॥ ఎఱుక మరువడెవ్వడే పాపపుణ్యంబు । లత
నికంటవనచు శ్రుతులయందు। వినుచుకనుచు నిన్ను
విడువనాకది గూర్పు । రఘు॥ (౨౪౭)

గీ॥ జీవతనువులమూఁడింటి చిక్కుఁదెలిసి । బ్రహ్మ
తనువుల మూఁడింటి పద్ధతిగన । వీనికవ్వలసాక్షి వి
వేకదయ్యు । రఘు॥ (౨౪౮)

ఆ॥ సాక్షిసాక్షియనిన సాక్షివేరేలేదు । ధరణి
నెఱుక నెఱుగు నెఱుకసాక్షి యట్టిసాక్షి రూపమచ
లంబునీవందు । రఘు॥ (౨౪౯)

గీ॥ పరమపురుషుండ వీవ లీభక్తినిన్నుఁ । బూజ
లొనరించి నిన్నెంతుఁ బూర్ణశక్తి । నన్నుఁయ్యెడను గాను
బ్రోవవెయచల రూప । రఘు॥ (౨౫౦)

ఆ॥ రెండుకనులలో నఖండరూపముతోఁ ధ్యానిం
దుకొన్నస్వామి విన్నుఁదలఁతు । నెండజేర్చి నన్నఖం
డరూపుని జేయు । రఘు॥ (౨౫౧)

ఆ॥ ముద్రవైదు నేకముఖముగఁజూచిన । కామ
ముఖ్యులరులు గదలలేరు । గాలిలేక దివ్వెగదలునా
యెంధ్రైన । రఘు॥ (౨౫౨)

తే॥ అచల భావమెఱిగి యంతయుదానైన । ఘ
నుఁడు కామముల మకడకుఁజిమ్ము । పర్వతమును గా
లిబడఁ ద్రోయఁగలదొకో । రఘు॥ (౨౫౩)

ఆ॥ గురునిబోధఁగ్నాన్ని గుఱినిల్వనేరదు । పుస్తక
ముల జదువఁ బొత్తుబడును । తలపహోతపాలుతల్లిపా
లగునొకో । రఘు॥ (౨౫౪)

యోగపరత లేకయొనరునా మోక్షంబు । కర్మప
రతచేతఁ గష్టమింతె । వానలేకయున్న వరిపైరు పం
డునా । రఘు॥ (౨౫౫)

ఆ॥ క్రమత నెక్కి ముక్తికడఁ జేరవలెగాని । యె
గయునేని తుదకునెక్కనశమె । మెట్లుపట్టులే కచె
ట్టెక్కఁదరమౌనె । రఘు॥ (౨౫౬)

ఆ॥ బ్రహ్మమందుమనసు బాగుగాఁదాకిన । నిం
ద్రియంబులెల్లనెగయకడఁగు ॥ హరినిగన్న గజముల
డఁగకయుండునా । రఘు॥ (౨౪౭)

ఆ॥ అచలమందుహృదయమాత్మలీనతజెంద । కా
ముగుణములెల్లఁ గడకుబాయు । ముంగిసఁగనిపాము ము
ణిగిపాఱిన యట్లు । రఘు॥ (౨౪౮)

ఆ॥ నిష్కళంకమందు నిశ్చలంబుగామది । నిల్పి
చూడఁజూడనిగ్గుదేరుకు । పెరుగు జనువఁదరువమరి
వెన్నదేరుకదే । రఘు॥ (౨౪౯)

ఆ॥ అచలతత్త్వపరత నైక్యభావముగన । వ్యరుస
నూయడాయ వెరపుఁగనదె । పాము గాంచి కొక్కు
పరుగెత్తిదాగదే । రఘు॥ (౨౫౦)

గీ॥ ఇట్టిభావంబుదెలిసిన నీశ్వరుఁడగు । నంచు
బలికెదరెప్పుడు నఖిలమునులు । వారిభావనదెలియరె
వ్వరు ధరిత్రి । రఘు॥ (౨౫౧)

ఆ॥ అన్నిచోట్ల బ్రహ్మముపడఁ దరిచిన । ను
వులయందు నున్ననూనెభంగి । పెరుగునందు ఘృత
ముపరగినరీతిని । రఘు॥ (౨౫౨)

ఆ॥ అచలరూపమహిమ యవధూతకేకాక । యి
లను కర్మతులకు నెఱుఁగనగునె । కమల గంధమళికిఁగా
క కప్పలకౌనె । రఘు॥ (౨౫౩)

ఆ॥ జన్మకారణమని జనులెల్లఁగర్మంబు । తెలియ
లేరదేమొ తెలివిమాలి । కర్మలెల్లవదిలికనవలె బ్రహ్మం
బు । రఘు॥ (౨౫౪)

ఆ॥ మూడునదులపైని మేడలోవిలసిల్లు। ముడితెఁ
గూడలేక మూర్ఖజనులు। పరులనుగువబల్కఁ బట్టఁబో
వెదరేమొ। రఘు॥ (౧౬౫)

ఆ॥ అండ పిండ పద్మజాండంబు నందెల్ల। నా
త్మనిండియుండు ననవరతము। సాక్షిగతితదన్యసాక్షి
నైయుండెద। రఘు॥ (౧౬౬)

ఆ॥ ఆరుమూడు గట్టి యనిశంబు నాలోని। యూ
రు నొక్క తమ్మెర యూచుందు। నాగ్రమైన యరు
ల నడఁగింపఁగోరెద। రఘు॥ (౧౬౭)

ఆ॥ తల్లినీవెయనుచుఁ దండ్రినీవంచును। భ్రాతనీ
వెయనుచు బ్రహ్మనుచు। గురుఁడనీవెయంచుఁ గూ
ర్మితోఁ దలఁచెద। రఘు॥ (౧౬౮)

ఆ॥ అన్నివస్తువులనున్న శబ్దములలో। నన్నిక
ళలలోన ననవరతము। నిండియున్నబయలు నీవె బ్ర
హ్మంబంటి। రఘు॥ (౧౬౯)

ఆ॥ పంచభూతములను బంచాక్షరంబులఁ। బం
చవర్ణములను పద్ధతిగను। నేమెకాదెబ్రహ్మ మింత
యు చాటను। రఘు॥ (౧౭౦)

ఆ॥ పైనిబయలుజూచి పరమాత్మ యనియెంచి। లో
నిబయలుజూచి లోకపూర్ణ। భావమెన్ను తెల్వి బ
హ్మమైనిల్చెను। రఘు॥ (౧౭౧)

గీ॥ అరయ నాగ్నేయ కమలంబు నందు మెరయు।
దృశ్యమంతయు నెఱిగెడు దృక్కువంటి। దనియాదీ
నికిసాక్షి నేననియుంగంటి। రఘు॥ (౧౭౨)

ఆ॥ కళలరహితమగుచు ఘనముగా మెఱసెడు । స్వామివీవటంచు సన్నుతింతు । నిరుపమాన విభవ నిర్గుణబ్రహ్మశ్రీ ।రఘు॥ (౨౨౩)

ఆ॥ నెగడు కళలఁజూచి నిష్కళందున నిల్పి । నిల్పినట్టితెలివినిశ్చయించి । బ్రహ్మ మెఱుంగువారు పరమ యోగీంద్రులు । రఘు॥ (౨౨౪)

ఆ॥ గురుఁడువిష్ణుఁడంచు గురిమీరఁ దలఁచుచు। గురు పాదసేవ మఱువకెవను । బొట్టుగొల్పి రేనిపుట్టరుఁ జగతిలో ।రఘు॥ (౨౨౫)

గీ॥ తాను సేనన కుండిన దానిపేరె । యచలమంచును మనసులో నరయువలయు । గానియెఱుకేను పేరొక ఘనము గాదు । రఘు॥ (౨౨౬)

ఆ॥ మొదల బోధజేసి ముదముతో సద్గురుఁడచలమెఱుంగు భావమంతఁ దెలియ । జేసియెఱుక గాని శేషంబొసంగును । రఘు॥ (౨౨౭)

గీ॥ సాధనయొకింత లేనిసంసారమందు । సారతనుగాంచు ప్రాపున్యచయముకల్మి । గురుడద్వైతస్వరూపమున్ గుఱుతుఁదెలియు। రఘు॥ (౨౨౮)

గీ॥ శరణుశరణంచు గురుపాదసరసిజములు । మరవకెప్పుడుఁ దలఁచెడిమౌనివరులు । ముక్తిగాంతురు నీపాదభక్తులగుచు । రఘు॥ (౨౨౯)

గీ॥ సాధనంబులునాల్గింటి సరణిఁదెలిసి । యచలమైనట్టి బ్రహ్మార్థమెఱిగి । లేనివారలు పుట్టువు లేనివారు । రఘు॥ (౨౩౦)

గీ॥ అరయఁబరిపూర్ణమగుచున్న బరముజెంద నె। ఱుకసాధనమగుటఁ డాఁరేర్పరించి। తగనెఱింగించువారలు తత్త్వవిదులు। రఘు॥ (౨౮౧)

ఆ॥ ఆత్మతత్త్వమున్న నాద్యంతములునున్న। మధ్యమంబునున్న మహిమదెలియ। మూలమెఱుగకున్న ముక్తినిగనరన్న। రఘు॥ (౨౮౨)

ఆ॥ స్వాద[illegible]ని సంసారగహ్వానంబు। విడువలేరు[illegible]। స్వార్థకంబునీదుసద్భక్తిఁగనరయో। రఘు॥ (౨౮౩)

ఆ॥ కూటి కొఱకుఁగాదె [illegible]టివిద్యలునేర్చి। వి[illegible]గుటకట వెఱ్ఱిగాక। విద్య[illegible]న నాత్మవేత్తృత్వమగుగదా। రఘు॥ (౨౮౪)

[illegible] దేహానివసితమ్ము సోహమ్ము జూడక। తీర్థయాత్ర[illegible] తుదకుముక్తిలేక మదవ్రతిఁ జెడుదురు। రఘు॥ (౨౮౫)

ఆ॥ దేహమునుడిఁజేసి[illegible]నిమ్నగ జేసి। సోహమనెడిపరము సూక్తి నెఱిఁగి యారుతమ్ములందు నర్పింప వలవదా। రఘు॥ (౨౮౬)

ఆ॥ సమతమించ నారుకమలము లందున్న। బ్రహ్మహంసయంచుఁ బలుకుచుండు। బలుకుచున్న హంసఁబరికించి కనవలె। రఘు॥ (౨౮౭)

ఆ॥ స్త్రీల జూచినపుడె చీకాకు పడుదురు। కడుపులోని రోతగానలేరు। ప్రకృతిలోనివారు పరమెట్లుగాంతురు। రఘు॥ (౨౮౮)

ఆ॥ రామనామజపముల వ్వంత యాత్మలో । నిలి
పి తలపలేరు నిమిషమైన । రామ నామ మహిమ ర
హి జెప్పుదును గాని । రఘు ॥ (౨౮౯)

ఆ॥ మాయలోనఁబుట్టి మాయలోఁ బెరిగియు ।
మాయలోనడంగి మనుజులకట । మాయఁదెలియలే
కమఱిగి రా మాయనే ।రఘు ॥ (౨౯౦)

గీ॥ వింటిబద్ధలక్రింద నైన వీధిలోన । నాల్గురంగు
ల కావల నాటియున్న । వెలుగుఁజూచిన వారె కా
వేత్తలండ్రు । రఘు ॥ (౨౯౧)

ఆ॥ నల్లగుంటనట్టనడుమను విలసిల్లు । పిల్లమీద
చాలఁ బ్రీతిగల్గి । కల్లరీతి బ్రకృతిఁగాంచు తె బ్రహ్మం
బు । రఘు ॥ (౨౯౨)

ఆ॥ అండపిండ పద్మజాండములో వెలి । నాత్మఁజూ
డలేని యజ్ఞులట్లు । చూచువారి నెల్లఁ జులకనఁజూతు
రు । రఘు ॥ (౨౯౩)

ఆ॥ హృదయ కమలమందు నీశ్వరుండువసించు ।
గాసిలోనఁ గానికానరాడె । హాసికేగువారు గందురే
పరశివు । రఘు ॥ (౨౯౪)

గీ॥ ఉదక తేజంబులను రెంటినూహచేత । సు
షిరమునఁ దిప్పినిల్పెడు సూటిదెలిసి । దానిమూర్ధ్వ
పరంబు దాబూనవలెను । రఘు ॥ (౨౯౫)

గీ॥ పంచ దశిమంత్రవర్ణ తాత్పర్యమెఱిగి । షోడ
శాక్షరి మంత్రంబు సూటిదెలిసి । ద్వాదశాక్షరిఁదె
లిసినదైవమతఁడె । రఘు ॥ (౨౯౬)

ఆ॥ ఇంతకన్నసూక్ష్మమీ మహిలేదని । కోరిడె
లిసికొంటి గురునికరుణ । గరుణతోడ బ్రోవుకమల
సంభవనుత । రఘు॥ (౨౯౭)

గీ॥ ఆశలడగించి యీగ్రంథ మచలమగుచు । నె
ప్పనుజ్ఞానులగువారికొప్పిదముగ । నిట్టిగ్రంథంబుఁ జే
కొనుమింపుతోడ । రఘుకులాంబోధి సోమ శ్రీరామ
నామ ॥ (౨౯౮)

ఆ॥ గురునికరుణచేతఁ గూర్చితిగ్రంథంబు । త
ప్పులున్ననవియు నొప్పుగాగ । మెప్పుఁజేసి బ్రోవుమీ
నిన్ను వేడెద । రఘుకులాబ్ధి సోమరామనామ॥ (౨౯౯)

ఆ॥ సత్యరూపుఁడైన సాక్షినిజూడని । నిత్యకర్మ
జాలనిరతులకట । ప్రత్యగాత్మలగుచు బరమొల్లు గం
దురు । రఘుకులాబ్ధి సోమ రామ నామ ॥ (౩౦౦)

ఆ॥ ఇట్టిపద్యవితతి నింపుతోఁజదివిన । పుణ్యుల
కుఁ ద్వదంఘ్రి పూర్ణ భక్తి । భుక్తి వ్యాప్తియుక్తి
ముక్తియుఁ జేకూర్చు రఘుకులాబ్ధి సోమ రామ
నామ ॥ (౩౦౧)

ఇది శ్రీయాజ్ఞవల్క్య శాఖోత్పన్న కాశ్యప సగోత్ర
పవిత్ర రెడ్డివంశ క్షీర పారావార రాకాసుధా
కర బ్రహ్మాయామాత్యపుత్ర శ్రీజగద్గురువిశ్వ
నాథావధూతాచార్య శిష్యవర్య సుజన
విధేయ సుబ్రహ్మణ్యనామధేయ ప్ర
ణీతంబగు నద్వైత రహస్యంబను
వేదాంత గ్రంథము, సంపూర్ణము.

శ్రీగురవేనమః

ప్రకటన పత్రిక.

శ్రీమచ్చెన్న పురంబున పెద్దినాయని పేట నాటుపిళ్ళారి గుడి వీధి కవాటు సంఖ్య (౨౦) గలయింటను విక్రయింపంబడు వేదాంతగ్రంథముల వివరము.

	వెలలు		పోస్టేజి	
	రు	అ	అ	పై
సుజ్ఞానదీపమను గుర్వుగీత ౨౭౮ శ్లోకం...	౧	౮	౧	౦
శ్రీశివరామదీక్షితీయమను అచల గ్రంథము	౧	౦	౧	౦
శుద్ధనిర్గుణకందార్థదరువులు తాత్పర్యంసహా	౦	౧౨	౧	౦
శ్రీకృష్ణబోధామృతము, ౧౨ రాజులకథలు	౦	౧౨	౧	౦
శ్రీకృష్ణోద్ధవ సంవాదమను పరమపదమార్గము	౦	౮	౦	౬
శ్రీరామహృదయమను ఇంద్రజాలపుకథలు	౦	౮	౧	౦
వసిష్ఠజనకసంవాదము, అతీతమార్గగ్రంథం	౦	౮	౧	౦
శుకపంచవింశతియను ౨౫ - కథలు ...	౦	౮	౧	౦
సుజ్ఞానరత్నావళి, ౧౦౮ వేదాంతకీర్తనలు	౦	౬	౨	౬
భక్తవిజయమను ౧౦ మహాపతివ్రతలకథలు	౦	౬	౦	౬
ఉషాపరిణయము, వచనకావ్యము ...	౦	౬	౨	౬
శ్రీకృష్ణ నృగు మహారాజు సంవాదము	౦	౪	౦	౬
యోగానంద చరిత్ర, యక్షగానము...	౦	౪	౦	౬
అద్వైత రహస్యము	౦	౪	౦	౬
ఆత్మవిలక్షణసారమను గ్రంథము ...	౦	౨	౦	౬
ఆంధ్రపంచీకరణము	౦	౨	౦	౬
బసవశతకము, వేదాంతము	౦	౧	౦	౬

ఈరిజిష్టరు గ్రంథముల కొనెడు వారలకు రూ ౧౧౦ కి రూ ౧౦-వంతున కమీషను (అనగాతోని) యివ్వబడును. రూ ౧౧-కు తక్కువగా కొనెడు వారలకు కమీషను లేదు. తపాలాబిళ్లలు పుచ్చుకోబడవు.